
వికారాబాద్: స్వామివారి పల్లకీ మోస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

తాండూరు: దసరా వేడుకలు తిలకించేందుకు హాజరైన ప్రజలు. సమావేశంలో మాట్లాడుతున్న శాసనమండలి చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి


పరిగి: దసరా పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి తదితరులు

వైభవంగా దసరా

- చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఊరూరా రావణ దహనం
- జమ్మిచెట్టు వద్ద పూజలు చేసిన నేతలు, గ్రామపెద్దలు
- భక్తులతో ఆలయాలు కిటకిట

కొడంగల్: శమీ చెట్టుకు పూజలు చేస్తున్న రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కుటుంబ సభ్యులు

న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ: జిల్లా వ్యాప్తంగా దసరా ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఊరూవాడల్లో శమి, ఆయుధ, వాహన పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. హిందూ ఉత్సవ కేంద్ర సమితి, వీరశైవ సమాజం, ఆర్య వైశ్యసంఘంతో పాటు పలు కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో శనివారం రాత్రి తాండూరు పట్టణంలోని బోనమ్మ దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సామూహిక దసరా(శమిపూజ) కార్యక్రమం కనుల పండువగా జరిగింది. పాలపిట్ట దర్శనం అనంతరం నేతలు, పట్టణ ప్రముఖులు కలిసి శమి వృక్షానికి పూజలు చేసి భారీ రావణాసుర బొమ్మను దహనం చేశారు. సామూహిక దసరా వేడుకల్లో పాల్గొన్న శాసన మండలి చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న మాట్లాడుతూ పండుగలు ఏవైనా కులమతాలకు అతీతంగా శాంతియుతంగా జరుపుకోవడం మంచిదన్నారు. పరిగి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో శమి వృక్షానికి పూజలు చేసిన అనంతరం, రావణాసుర దహనం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు సిద్ధాంతి పార్థసారథి, ఎ.సురేందర్‌కుమార్, కె.శ్రీనివాస్‌రెడ్డి, కొప్పుల రామకృష్ణారెడ్డి, కొప్పుల రఘుమోహన్‌రెడ్డి, కొప్పుల అనిల్‌రెడ్డి, బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రంగంపల్లి కృష్ణారెడ్డి, పెంట య్యగుప్త, ఎర్రగడ్డపల్లి క్రిష్ణ, హిందూ ఉత్సవ సమితి అధ్యక్ష, కార్యదర్శులు రమేశ్, ముకుంద నాగేశ్వర్, భక్తులు పాల్గొన్నారు. కొడంగల్ శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని రాజావతారంలో అశ్వవాహనంపై ప్రత్యేకంగా అలంకరించి పట్టణ వీధుల్లో ఊరేగించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కుటుంబ సభ్యులు స్థానిక మహాదేవుని ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం శమీ చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వికారాబాద్ ఆలంపల్లిలోని శ్రీ అనంతపద్మ నాభ స్వామి దేవాలయంలో స్వామివారికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు చేశారు. అశ్వవాహనంపై ఊరేగుతున్న స్వామివారి పల్లకీ మోశారు.

పెద్దేముల్ : జనగాంలో పండుగ విశిష్టతను వివరిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు గంజి బందెప్ప

కులకచర్లలో శమీపూజలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు


దోమ: జమ్మి చెట్టుకు పూజలు నిర్వహిస్తున్న మాజీ సర్పంచ్ రాజిరెడ్డి

తాండూరులో రావణాసుర దహనం

పరిగిలో...

నవాబుపేట, అక్టోబర్13: చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య స్వగ్రామం చించల్‌పేటలో కుటుంబ సమేతంగా దుర్గామాతకు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆయుధ, వాహన పూజలు చేసి దసరా వేడుకల్లో గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు.

మర్పల్లి :పంచలింగాలలో దుర్గమాత ఊరేగింపులో కోలాటమాడుతున్న మహిళలు, చిన్నారులు

వికారాబాద్‌లో కోలాటం ఆడుతున్న మహిళలు,చిన్నారులు

బొంరాస్‌పేట తుంకిమెట్ల గ్రామంలో దుర్గా మాత ఊరేగింపు.

తాండూరు రూపురేఖలు మారుస్తా

తాండూరు, అక్టోబర్ 13: సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ప్రసాద్‌కుమార్ సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి రెండేళ్లలో 'తాండూరు' రూపురేఖలు మారుస్తామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తాండూరు ప్రజాభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన తాను ఊపిరి ఉన్నంతవరకు తాండూరు ప్రజలకు సేవకుడిగా ఉంటానన్నారు. తాను గెలిచినప్పటి నుంచి వారంలో 3 నుంచి 4 రోజులు తాండూరులోనే ఉంటున్నానని తెలిపారు. అక్రమంగా డబ్బు సంపాదించడం తన 30 ఏండ్ల రాజకీయ జీవితంలో లేదన్నారు. పదవులు ఇస్తామని ఆశపెట్టి ఎవరిని దోచుకోవడం లేదని, పార్టీ కోసం, ప్రజల కోసం ప్రతి నిమిషం పని చేసే వ్యక్తులకే పదవులు ఇస్తామన్నారు. ఇందిరమ్మ కమిటీలను గ్రామస్థాయిలో చర్చించి పారదర్శకంగా చేస్తామన్నారు. అక్రమంగా ఇసుక, ఎర్రమట్టి, మైనింగ్ అనేది బోగస్ మాటలని విమర్శించారు. తాండూరులో గతంలో ఏమి జరిగింది, ఇప్పుడు ఏమి జరుగుతుందని ప్రజలకు, నేతలకు, అధికారులకు తెలుసన్నారు. తమ పాలనలో అవినీతి, అన్యాయం, అక్రమాలు జరగలేవని, ఇక ముందు కూడా జరగవని తెలిపారు. రెండు సంవత్సరాల్లో తాండూరును ఎలా అభివృద్ధి చేస్తానో చూడండని సవాల్ చేశారు. ఇప్పటికే ఇండస్ట్రీయల్ పార్కు, నర్సింగ్, ఐటీఐ కళాశాల పనులు చక్కగా కొనసాగుతున్నాయన్నారు. త్వరలో బైపాస్ రోడ్డును పూర్తి చేసి తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు వేస్తామన్నారు. అందుకు సంబంధిత టెండర్లు జరుగుతున్నట్లు తెలిపారు. తాండూరు పాత మున్సిపల్‌లో ఈఎస్ఐ ఆస్పత్రిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బషీరాబాద్ పీహెచ్‌సీ నుంచి సీహెచ్‌సీకి మార్చి ప్రత్యేక వైద్యులను నియమించినట్లు తెలిపారు. జిల్లా ఆస్పత్రిపై ప్రత్యేక శ్రద్ధ వహించి రోగులకు కావాల్సిన సదుపాయాలన్ని కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామన్నారు. యా లాల మండలం దౌలాపూర్‌లో కృషి విజ్ఞాన కేంద్రంతో పాటు తాండూరు ప్రాంతంలో సమీకృత గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పరిగి, అక్టోబర్ 13 ః పరిగి మండలం రంగాపూర్‌లోని శ్రీ సత్యసాయి సేవా కేంద్రంలో ఆదివారం సత్యసాయి సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు ఠాగూర్, రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జి ఎం.కిరణ్‌కుమార్‌లు మాట్లాడుతూ యువతకు జీవనోపాధి కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. కార్యక్రమలలో వికారాబాద్, కెరెల్లి, తాండూరు, మాదారం, రంగాపూర్ సేవా సమితి కార్యకర్తలు పాల్గొన్నారు.

వికారాబాద్, అక్టోబర్ 13 : వికారాబాద్ పట్టణంలోని శ్రీ బుగ్గరామలింగేశ్వర దేవాలయాన్ని శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఇందులో భాగంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ బుగ్గరామలింగేశ్వర ఆలయ విశిష్టతను తెలుసుకున్నారు.

పరిగి, అక్టోబర్ 13 : దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా పరిగి పట్టణంలోని వివిధ కాలనీలలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహాలను ఆదివారం లక్నాపూర్ ప్రాజెక్టులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ సర్పంచ్ సిద్ధాంతి పార్థసారథి, మాజీ జడ్పీటీసీ ఎస్పీ బాబయ్య, కౌన్సిలర్ వారాల రవీంద్ర, నాయకులు చిన్న నర్సింహులు, బాలస్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్, అక్టోబర్ 13 : తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆదివారం పెద్దేముల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాజా రాజకీయ పరిణామాలపై సుధీర్ఘంగా చర్చించారు. కోహిర్ శ్రీనివాస్ వెంట పెద్దేముల్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు డీవై ప్రసాద్,యువనాయకులు బంగ్ల రఘు, శశికుమార్, రాము,తదితరులు ఉన్నారు.

వికారాబాద్, అక్టోబర్ 13 : విజయదశమి సందర్భంగా శనివారం, ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేను కలిసిన వారిలో పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు అనంత్‌రెడ్డి, గోపాల్, పార్టీ నాయకులు పాండు, విజయ్‌కుమార్, నర్సింహులు, చంద్రశేఖర్‌రెడ్డి, గయాజ్, అశోక్, షఫీ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
CHANGE OF NAME
★ I, Mohammad husamoddin (Old Names) S/o. Mohammad Ekramoddin, R/o.H.No.6-4-101, Street : Arfathpura, Mandal: KORATLA-505326, District Jagtial, Telangana, Have Changed My Name as MOHAMMAD HUSSAM UDDIN
NTK-325721-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

పెద్దేముల్, అక్టోబర్ 13 : గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం పెద్దేముల్ పోలీసు స్టేషన్ పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామ శివారులో జరిగింది..స్థానిక ఎస్ఐ కె.గిరి కథనం ప్రకారం.మండల పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన పెద్ద కుర్వ బాలప్ప మొక్కజొన్న పంటకు ప్రతి రోజు రాత్రిపూట కాపాల కోసం వెళుతున్నాడు. శనివారం రాత్రి పొలానికి వెళుతున్నాని ఇంట్లో చెప్పి వెళ్లాడు. అర్ధరాత్రి కుర్వబాలప్పను గుర్తుతెలియని వాహనం ఢీకొన్న విషయాన్ని తెలుసుకున్న ఆయన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం తాండూరు జిల్లా ప్రభుత్వ దవాఖానకు తీసుకొని వెళ్లగా అప్పటికే బాలప్ప మరణించాడు. ఈ విషయమై బాలప్ప భార్య పెద్ద కుర్వ అంజిలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తును వేగంగా ప్రారంభించినట్లు పెద్దేముల్ ఎస్ఐ కె.గిరి తెలిపారు. కాగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదివారం ఉదయం జిల్లా ఆసుపత్రిలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట పెద్దేముల్ మండల మాజీ జడ్పీటీసీ ధారాసింగ్,నాయకులు బిచ్చన్న తదితరులు ఉన్నారు.

కారు, బైక్ ఢీ.. వ్యక్తి మృతి

కొడంగల్, అక్టోబర్ 13: కారు బైక్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బొంరాస్‌పేట మండలంలోని బుర్రితండా చెక్‌పోస్టు వద్ద ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం..నారాయణపేట మద్దూర్ మండలంలోని చింతల్‌దిన్నె గ్రామానికి చెందిన ఎరుకలి మొగులప్ప బైక్‌పై హైదరాబాద్ నుంచి మద్దూర్ మండలంలోని చింతల్‌దిన్నె గ్రామానికి వెళుతున్నాడు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న కారు అతివేగంగా బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో మొగులప్పకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి ఆశప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

వైద్యం అందక బర్రె మృతి

వికారాబాద్, అక్టోబర్ 13 : సకాలంలో వైద్యం అందక ఓ బర్రె మృతి చెందింది. మోమిన్ పేట మండల పరిధిలోని రాళ్లగుడపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రాజు కుటుంబ సభ్యులు పాలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తారు. వారి వద్ద ఒక ఆవు, రెండు బర్రెలు ఉండగా.. ఒకటి మృతి చెందింది. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి ప్రస వవేదన పడుతున్న బర్రెకు వైద్యం అవసరం అని తెలు సుకొని యజమాని పశువైద్యాధికారులకు, టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసినా ఎలాంటి సాయం అందలేదు. మధ్యాహ్నం సమయంలో బర్రె దూడకు జన్మ నిచ్చి...తీవ్ర అస్వస్థతకు గురై వైద్యం అందక మృతి చెందింది. విషయం తెలు సుకున్న గ్రామస్తులు బర్రె మృతికి పశువైద్యాధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి మృతి చెందిన గేదె యజమానికి ఆర్థిక సహాయం అందించాలని వారు కోరుతున్నారు. బర్రె విలువ రూ.1.60లక్షలు ఉంటుందన్నారు.

కాంగ్రెస్ పాలనపై మహిళల ఆగ్రహం

వికారాబాద్, అక్టోబర్ 13 : మండల పరిధిలోని కొటాలగూడ గ్రామంలో గత 3,4 రోజులుగా మిషన్ భగీరథ నీరు రావడం లేదని, పది రోజుల నుంచి గ్రామంలో చెత్త బండి రాకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుక పోయిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి రావాల్సిన నిధులు రాకపోవడంతో అభివృద్ధి కుంటుపడిపోతుందన్నారు. పారిశుధ్య కార్మికులకు గత 2,3 నెలలుగా జీతాలు కూడా ఇవ్వక పోవడంతో వారు పనులు చేసేందుకు ఆసక్తి చూపడం లేదన్నారు. దీంతో గ్రామంలో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారిందని ప్రజలు మండిపడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుఖసంతోషాలతో జీవనం గడిపామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ ప్రజలు నిరంతరం ఏదో విధంగా ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ ఇబ్రహీంపట్నం/మహేశ్వరం } 80966 77668
: 80966 77962